

తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

గురువారం 25 ఏప్రిల్ 2024 పేజీలు 8

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తాటిపర్తి జీవన్ రెడ్డి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 24:** నిజామాబాద్ పార్లమెంట్ ఎం పి అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు స్థానిక నాయకులతో కలిసి వెళ్లి కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి , ఉర్దూ అకాడమీ కార్పొరేషన్ చైర్మన్ తహర్ బిన్ , వాటర్ అండ్ మినరల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ , మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత , డీసీసీ టౌన్ ప్రెసిడెంట్ కేశ వేణు , పీసీసీ ప్రధాన కార్యదర్శి గొడుగు గంగాధర్ పాల్గొన్నారు .

## స్టేట్ 1వ ర్యాంక్ సాధించిన లక్ష్మీ ప్రీతి...!!!!



**ముప్కాల్ , ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి :** ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన జక్కుల లక్ష్మీ ప్రీతి ఇంటర్ మొదటి సంవత్సరం (MPC) ఎంపీసీ గ్రూప్ లో 470/468 మార్కులు పొంది స్టేట్ మొదటి ర్యాంక్ సాధించినట్లు విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు. స్థానిక మండల కేంద్రానికి చెందిన జక్కుల ప్రవీణ్ కుమార్-రామదేవిల కూతురు జక్కుల లక్ష్మీ ప్రీతి హైదరాబాద్ లోని 'అవిష్కర్ కళాశాలలో' లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఈ సందర్భంగా ముప్కాల్ అమ్మాయికి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ రావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తు అభినందనలు తెలియజేశారు.

# ఫిర్యాదులు, సూచనలకై పరిశీలకులను సంప్రదించవచ్చు

### రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 24:** పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సాధారణ పరిశీలకులుగా ఎలిస్ వజ్ ఆర్, ఐ.ఏ.ఎస్ (2005 బ్యాచ్) వ్యవహరిస్తున్నారని తెలిపారు. నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఎన్నికల సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయదలచిన వారు జనరల్ అబ్జర్వర్ ను సెల్ నెంబర్ 8985340522 ద్వారా సంప్రదించవచ్చని, నిజామాబాద్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రతిరోజూ ఉదయం 9.30 నుండి 11.00 గంటల మధ్యన నేరుగా కలిసి ఫిర్యాదులు, సూచనలు అందజేయవవచ్చని సూచించారు.

అదేవిధంగా, వ్యయ పరిశీలకులుగా డీ.ఎం.నెమ్మీ, ఐ.ఆర్.ఎస్ (2015 బ్యాచ్) వ్యవహరిస్తున్నారని, సెల్ నెంబర్ 8985341588 ద్వారా అబ్జర్వర్ ను సంప్రదించవవచ్చని కలెక్టర్ సూచించారు. వ్యయ పరిశీలకులను నిజామాబాద్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రతిరోజూ సాయంత్రం 5.00 నుండి 6.00 గంటల మధ్యన నేరుగా కూడా కలిసి ఫిర్యాదులు,





మిగతా 2లో..

## బుధవారం రోజున 18 నామినేషన్లు

### రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 24:** పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి బుధవారం పద్దెనిమిది ( 18 ) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ నాల్గవ సెట్ నామినేషన్, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా (బీజేపీ) అరవింద్ ధర్మపురి మూడవ సెట్ నామినేషన్, కాంగ్రెస్ అభ్యర్థిగా టి.జీవన్ రెడ్డి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని అన్నారు. స్వతంత్ర అభ్యర్థి ఆరె రాజేందర్ మూడవ సెట్ నామినేషన్ వేశారని, జి.సాయికృష్ణ మూర్తి యుగ





తులసి పార్టీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని వివరించారు. అలాగే, స్వతంత్ర అభ్యర్థులుగా కొండూరు గంగాధర్, పోతు నవీన్, దేశబోయిన లక్ష్మీనారాయణ, చెంచుల అశోక్, ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థిగా మొగిలి రాజ్ కుమార్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పానుగంటి రజిత వాణి, ప్రజాసేన పార్టీ అభ్యర్థిగా పోతు నాగార్జున్ ఒక సెట్ చొప్పున, స్వతంత్ర అభ్యర్థిగా ముత్యం రఘు రెండు సెట్ల నామినేషన్లు సమర్పించారని తెలిపారు. ఆలిండియా నేషనల్ పార్టీ అభ్యర్థిగా ఎం.డీ.షాహెద్ ఖాన్ రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారని వివరించారు. కాగా, నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటివరకు 33 మంది అభ్యర్థులు మొత్తం 62 నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.

## ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

*ప్రతికూలికి కొలతలకు సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలి*

*ప్రతిఒక కూలికి 250రోజుల పనికల్పించాలి*

*కుటుంబంలోని అందరికి పనికల్పించాలి*

*ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ డిమాండ్*



**సిరికొండ, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**

ఉపాధి హామీ పనిని కేంద్రప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని, ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు పునుకుంటున్నదని ఐఎఫ్టియు లిజిల్లా సహాయ

మిగతా 2లో..

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో స్కిల్ ఎన్ హన్స్ మెంట్ కోర్స్ పరీక్షల షెడ్యూలు విడుదల

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజా జ్యోతి ఏప్రిల్ 24:** తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో స్కిల్ ఎన్ హన్స్మెంట్ కోర్స్ రెండవ, నాల్గవ మరియు ఆరవ సెమిస్టర్ రెగ్యులర్/ బ్యాక్లాగ్ ప్రాక్టికల్ పరీక్షల షెడ్యూల్ ను అధికారులు విడుదల చేసినారు. గ్రూప్- ఏ కళాశాలలో 16- 5- 2024 నుండి 31-5-2024 వరకు గ్రూప్ -బి కళాశాలలో 25-6-2024 నుండి 31-5-2024 లోపు నిర్వహించుకొని మార్కులను విశ్వవిద్యాలయ వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య. ఎం.అరుణ పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలంగాణ విశ్వవిద్యాలయం వెబ్సైట్లో పొందుపరిచామని కంట్రోలర్ పేర్కొన్నారు.

## బి.ఎడ్. సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ఆరవ రోజు ప్రశాంతంగా జరిగాయి

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజా జ్యోతి ఏప్రిల్ 24:** తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో బి.ఎడ్. మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ఆరోవ రోజు ప్రశాంతంగా జరిగాయి. ఈరోజు జరిగిన పరీక్షలకు 1062 మంది విద్యార్థులకు 1006 మంది విద్యార్థులు హాజరయ్యారు 56 మంది గైరాజరయ్యారు. బి.ఎడ్ పరీక్ష కేంద్రాలు

గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నిజామాబాద్, ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి, ఎస్ ఆర్ ఎన్ కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాన్సువాడ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్మూర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోధన్ సెంటర్ ల లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆడి సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ గారు తెలిపారు.

## మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య



**సిరికొండ, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన గుర్రాల రవీందర్ 42 అనే వ్యక్తి మనస్థాపానికి గురై చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక ఎస్సై జి.రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పిర్యాది గుర్రాల శ్యామల 35 సం లు గ్రామం, గడ్కోల్ పిర్యాదు ఏమనగా మృతుడు గుర్రాల రవీందర్ తండ్రి గంగారాం ముదిరాజ్ ని 15 రోజుల కిందట గడ్కోల్ గ్రామానికి చెందిన వ్యక్తి మరియు ఆమె బంధువులు కొట్టిన విషయం లో మృతుడు మనస్థాపానికి గురై బుధవారం రోజు అందజ 9:30 గంటల సమయంలో తన పొలంలో టేకు చెట్టుకు త్రాడు తో ఉరి వేసుకొని చనిపోయాడని, ఇట్టి విషయం లో దరఖాస్తు రాగ కేసు నమోదు చేసి మృతుని శవమును శవ పరీక్షా నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విప్లవోద్యమ నేత అమరుడు కామ్రేడ్ మూలుగు రాజేందర్ స్మారక స్థూపం నిర్మాణం పనులు ప్రారంభం

**సిరికొండ, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఆర్మూర్ డివిజన్ నాయకులు, రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ మూలుగు రాజేందర్ స్మారక స్థూపం నిర్మాణం పనులను సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఆర్మూర్ డివిజన్ నాయకులు ఎం. లింబాద్రి ముగ్గు పోయగా, ఆర్. దామోదర్ మట్టిత్రవ్వి నిర్మాణం పనులను బుధవారం నాడుప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్ మాట్లాడుతు.... కామ్రేడ్ మూలుగు రాజేందర్ సిరికొండ మండలంతో పాటు జిల్లా వ్యాపితంగా రైతాంగా పోరాటల్లో చురుకైన పాత్ర పోశించారని,మండలంలో సిరికొండ, రావుట్ల, గడ్కోల్, తూంపల్లి లాంటి గ్రామాల్లో భూపోరాటాలు చేపట్టిన దానిలో అయన కృషి చిరస్మరణీయం అన్నారు. విప్లవోద్యమంలో నిర్మాణంలో పట్టుదలతో పనిచేసిన అధర్మ కమ్యూనిస్ట్ నాయకుడు అన్నారు. ఆయన స్మారక చిహ్నం (స్తూపం) నిర్మాణం తలపెట్టడం సిపిఐఎంఎల్ మాస్ లైన్ విప్లవ కర్తవ్యాలను ముందుకు తిసుకొని పోవడమేన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికేఎంఎస్)నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఈ.రమేష్, (ఏఐపికేఎంఎస్) జిల్లా నాయకులు బి. కిషోర్, సిపిఐ(ఎం ఎల్.) ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు ఎం. లింబాద్రి,డి. సాయిరెడ్డి, మండల నాయకులు బి. సర్పంచ్ సాయిలు, గ్యామ. గంగారాం, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ ఫలితాలలో నారాయణ ప్రభంజనం






**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 24:** నిజామాబాద్ విజయభేరి ఈరోజు ప్రకటించిన తెలంగాణ ఇంటర్మీడియట్ ఏప్రిల్ 2024 రెండవ సంవత్సరం ఫలితాలలో నిజామాబాద్ నారాయణ జూనియర్ కాలేజ్ విద్యార్థి జూనియర్ ఇంటర్లో 470 మార్కులకు గాను 467 మార్కులతో నారా మాధవి నాగస్రావ్య హాల్ టికెట్ నెంబర్ 2545103732 రాష్ట్రస్థాయిలో మూడవ మార్కు పొంది నిజామాబాద్ జిల్లా ఫస్ట్ మార్కు సాధించి నిజామాబాద్ ఖ్యాతిని తెలంగాణకి నారాయణ జూనియర్ కాలేజీకి గర్వకారణం అని నారాయణ విద్యాసంస్థ నిజామాబాద్ ప్రిన్సిపల్ కుంట లక్ష్మారెడ్డి ఏవో మేదరి శేఖర్ కోర్డిన్ యు వి ప్రసాద్ జిఎం కాట్రగడ్డ శ్రీనివాసరావు గారు అభినందించారు ఇటీవల విడుదలైన 2024 జేఈ మెయిన్, సెషన్ వన్ ఫలితాలలో కూడా నారాయణ 99.62% మర్రి హర్ష జిల్లాలో మొదటి స్థానంతో నారాయణ విజయప్రస్థానం ప్రారంభమైందని చెప్పడానికి గర్విస్తున్నాను. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిజామాబాదులో ఇంటర్ విద్యలో స్థాపించిన రెండవ సంవత్సరంలో నే జిల్లాలో మొదటి స్థానం మరియు రాష్ట్రస్థాయిలో మూడవ అత్యధిక మార్కు 467 అలాగే 466 లవంగా వైష్ణవి,పంచమహల్కర్ రియా ఇద్దరూ 465 కాటేపల్లి సాత్విక్ ,తాడూరి శ్రీరామ ప్రియ , రాచార్ల బాస్విని 464,బండి శ్రగ్వి ముగ్గురు, 462 అంబటి శర్వాణి ,నల్లూరి శ్లోకా చౌదరి ఇద్దరూ, 461 ఆకుల సుహాస్, 456 గంజి నిహారిక, 455 మెగావత్ అజయ్ ,451 గంగోని శ్రీదీప్తి సాధించడం మన నిజామాబాదులో కొత్త శకానికి నాంది పలుకుతున్నట్లు అయింది ఇలా జూనియర్ ఎంపీసీలో 470కి 460 పైన మార్కులు 10 మంది సాధించారు 466 పైన మార్కులు 3 మంది, 470 కి 450 పైన మార్కులు 13 మంది సాధించారు రెండవ సంవత్సరం సెకండ్ ఇయర్ తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు లో శివ రాశి కీర్తన 1000 మార్కులకు గాను 991 మర్రి హర్ష 987 మలిపాటి ఈశా 986 మాలే లిఖిత్ 985 లక్ష్మీ ప్రసన్న 984 శ్రీజ 982 మెహర్ నిధి 978 సిరి గారి హర్షిని 972 కట్టా శ్రీనివాసరెడ్డి 972 పెంట కారుణ్య 970 ఉత్తమ మార్కులు సాధించడం కాలేజీకి గర్వకారణంగా ప్రిన్సిపల్ లక్ష్మారెడ్డి గారు తెలియజేశారు .అలాగే జూనియర్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 424 బెస్ట్ మార్కుతో గోసాల దివ్యశ్రీ సాధించడం ఎంతో గర్వకారణంగా ఉంది అని తెలియజేస్తున్నాం.

## ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి..)
కార్యదర్శిలిఆర్. రమేష్‌లి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.....కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్)కు ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలకు పాల్పడుతుందని, నిధులను తగ్గించడానికి అనేక సమస్యలు సృష్టించి పథకాన్ని పాతరపెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని అన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ ఎం ఎం ఎస్) పేరుతో మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టడం కార్మికులకు సమస్యలను మొదలైన అని అన్నారు.

1) ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయలు ఇవ్వాలి.

2) వారానికి ఒకసారి మాస్టర్ ప్లే సిప్పులను ఇవ్వాలి.

3) పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలి.

4) వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలి, రద్దు చేసిన అల్వేన్స్ లోను వెంటనే చెల్లించాలి.

5) ప్రభుత్వం ప్రమాద భీమా 10 లక్షలు అవకాశం కల్పించాలి. ప్రమాద సేవతో చనిపోయిన కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.

6) జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలి రోజుకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలి.

7) పని ప్రదేశంలో ఓఆర్ఎస్ మెడికల్ కిట్లు మజ్జిగ పాకెట్లు. మంచినీళ్లు, టెంటు సౌకర్యం. వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించాలి. గడ్డ పలుగులు. పారలు. బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలి.

8) ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎన్ఎంఎంఎస్ లను నుండి ఏపీ వాళ్ళ అందరిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి. ఈఎస్ఐ. పిఆర్సి ని అమలు చేయాలి అని గోకినపల్లి వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికేఎంఎస్)నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఈ. రమేష్ అధ్యక్షత వహించాగా (ఏఐపికేఎంఎస్) జిల్లా నాయకులు బి. కిషోర్, సిపిఐ(ఎం ఎల్.) ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు ఆర్. దామోదర్, మండల కమిటీ సభ్యులు బి. సర్పంచ్ సాయిలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫిర్యాదులు, సూచనలకై పరిశీలకులను సంప్రదించవచ్చు

(మొదటిపేజీ తరువాయి..)
సూచనలు చేయవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు అబ్జర్వర్లు పార్లమెంటు నియోజకవర్గంలో అందుబాటులో ఉండి ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని, సెలవు దినాలలో మినహాయించి మిగితా అన్ని రోజులలో నిర్ణీత సమయాలలో పరిశీలకులను సంప్రదించవచ్చని అన్నారు.

### ఎన్నికల పరిశీలకులకు స్వాగతం పలికిన కలెక్టర్, సీ.పీ

కాగా, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రానికి చేరుకున్న నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు ఏలిస్ వజ్ ఆర్ ను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్ ఇతర జిల్లా అధికారులు బుధవారం ఉదయం నిజామాబాద్ రోడ్లు,భవనాల శాఖ అతిథి గృహంలో కలిసి పూల బొకేలు అందించి స్వాగతం పలికారు. నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్లతో కూడిన నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో లోక్ సభ ఎన్నికల నిర్వహణకై కొనసాగుతున్న ఏర్పాట్ల గురించి అబ్జర్వర్ కు కలెక్టర్ క్లుప్తంగా వివరించారు. జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో చేపట్టిన చర్యల గురించి తెలియజేశారు. కలెక్టర్ వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్ తదితరులు ఉన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో ఉషోదయ విద్యార్థుల ప్రభంజనం



**బోధన్ , ప్రజాజ్యోతి, ఏప్రిల్ 24:** ఇంటర్ ఫలితాల్లో బోధన్ ఉషోదయ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఇంటర్ ద్వితీయ కడెం అనిత రెండవ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ లో రాష్ట్రస్థాయిలో 993/1000 మార్కులు తో మొదటి ర్యాంకు ర్యాంకు సాధించి ప్రభంజనం సృష్టించింది ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ సూర్య ప్రకాష్, డైరెక్టర్ దుష్యంత్ , పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉషోదయ కళాశాల డైరెక్టర్ మాట్లాడుతూ మా కళాశాల రాష్ట్రస్థాయిలో సీనియర్ ఇంటర్ ఫలితాలలో మొదటి ర్యాంక్ సాధించడం ఆనందంగా ఉందన్నారు విద్యార్థిని మాట్లాడుతూ నాకు ర్యాంకు రావడం చాలా ఆనందంగా ఉందనిఅధ్యాపకులు,డైరెక్టర్, కరస్పాండెంట్ ప్రోత్సహించారని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో సిరికొండ విద్యార్థుల ప్రభంజనం



సిరికొండ, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో సిరికొండ మండలంలోని కామదేను జూనియర్ కళాశాల,తెలంగాణ రాష్ట్ర ఆదర్శ గురుకుల కళాశాల కు చెందిన విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.కామధేను కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి లో 470 కి గాను 455 జె సవీన (కొండూర్), 451 జె అక్షయ(ముచ్కూర్), 449 బి గోదావరి, 447 కె జ్యోస్న, 444 పి ఆశ్విత, 437 టి విజయ. బైపిసి లో 440 కి గాను 403 ఆర్ రాణీ(హుస్సేన్నగర్), 402 డి నిఖిత, ద్వితీయ సంవత్సరం లో ఎంపీసీ లో 1000 గాను 918 బి. వరుణ్ తేజ(రావుట్ల), బైపీసీ లో 869 ఆర్ నిఖిత(గొనుగొప్పుల), సీఈసీ లో 888 ఎం వైష్ణవీ (కొండూరు) మార్కులు సాధించారు.మాడల్ కాలేజి విద్యార్థినులు జి.శ్రీనిధి 444/470,గంగాభవాని 439/470,బైపీసీ హరిప్రసన్న 403/440,సీఈసీ నితిన్ 472/500 ఉత్తమ మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ పుప్పాల లక్ష్మీనరసయ్య,పి.శ్రీనివాస్ లు అభినందించారు.అనంతరం ప్రిన్సిపాల్ లు మాట్లాడుతూ.... ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో మొత్తం విద్యార్థులకు గాను 91 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఇట్టి విజయానికి దోహదపడిన అధ్యాపక బృందానికి మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డి నరేందర్, ఎం మధుసూదన్ మరియు వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ రిజియాన్ మేజర్ లీగ్ బేస్ బాల్ విజేతగా నిలిచిన సత్యశోధక్ పాఠశాల

సిరికొండ, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీ క్రీడా మైదానం హైదరాబాదులో గత రెండు రోజులుగా (23, 24 మంగళ, బుధవారం ) జరిగిన హైదరాబాద్ రీజినల్ (తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కలిపి ) మేజర్ లీగ్ బేస్ బాల్ (ఎం. యల్. బి ) అండర్ 12 ఛాంపియన్ పోటీలలో సత్యశోధక్ పాఠశాలకు జట్టు విజేతగా నిలిచి ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకోవడమైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. నిజామాబాద్ లో జరిగిన రౌండ్-1 మేజర్ లీగ్ బేస్ బాల్ కప్ ఎంపిక పోటీలలో సత్యశోధక్ పాఠశాల జట్టు అత్యంత ప్రతిభ కనబరిచి హైదరాబాద్ రిజియాన్ స్థాయికి ఎంపికైనది.రీజినల్ స్థాయిలో లీగ్ దశలో సత్యశోధక్ పాఠశాల జట్టుతో పాటు 8 జట్లు పాల్గొన్నాయి. హైదరాబాద్ రిజియాన్ విజేతగా నిలిచిన జట్టుకు మేజర్ లీగ్ బేస్ బాల్ (ఎం ఎల్ బి) కప్ ఇండియా ఇన్చార్జ్ అమెరికాకు చెందిన డేవిడ్



పాలేస్ మరియు ఇండియా కోచ్ డాక్టర్ కృష్ణ గార్ల చేతుల మీదుగా ట్రోఫీ మెమొంటోని అందించి అభినందించారు. హైదరాబాద్ రిజియాన్ స్థాయికి ఎంపికైన సత్యశోధక్ పాఠశాల జట్టులో పాఠశాలకు చెందిన పి.హేమంత్, డి.శ్రీకాంత్, కె.హర్షవర్ధన్, జి.విశాల్ డి.అన్వేష్, బి.తిరుపతి, యస్ . స్నేహిత్, కే . శ్రీకాంత్,బి.సాత్విక్, జి.ప్రదీప్, బి హర్షిత్, కె. అజయ్ లు సభ్యులుగా, పాఠశాల పి.ఈ.టి. ఉపాధ్యాయులు దండు అనిల్, బాదావత్ సంతోష్ లు కోచ్ మేనేజర్లుగా వ్యవహరించారు. హైదరాబాద్ రీజినల్ లీగ్ బేస్ బాల్ అండర్ 12 విభాగంలో సత్యశోధక్ పాఠశాల జట్టు ఛాంపియన్ గా నిలవడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం పరుస్తూ జట్టు విజయానికి కృషి చేసిన పాఠశాల క్రీడాకారులను, కోచ్ మేనేజర్లను మరియు సహకారం అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలియపనైనది. జిల్లా నుండి సత్యశోధక్ పాఠశాల జట్టు హైదరాబాద్ రీజినల్ మేజర్ లీగ్ బేస్ బాల్ కప్ విజేతగా నిలవడం పట్ల జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి వినోద్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్ హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్చంట్ గంగా మోహన్, సంయుక్త కార్యదర్శి చిప్ప నవీన్ పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 24: జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్ అధ్యక్షతన ఈరోజు కాంగ్రెస్ భవన్ లో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ కాలేద్ అహ్మద్ గారు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్లమెంట్ ఇంచార్జ్ రామార్తి గోపి గారు పాల్గొని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులు కష్టపడి జీవన్ రెడ్డి గారిని అధిక మెజారిటీ తో గెలిపిస్తే రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సులభం అని,కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుంది అని, భాజపా తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ప్రజలకు



తెలియపరిచేలా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రవీందర్,ముద్దసీర్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబుద్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ గారు, అన్సారీ గారు, జిల్లా కార్యవరగా సభ్యులు. నియోజవర్గ అధ్యక్షులు నాగేంద్ర బాబు గారు, ప్రీతం గారు, ఫర్హాన్ గారు మరియు మండల, గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నాగరాజ్ కళాకారుడికి ముంబైకర్లచే పిడికిలెత్తి జోహార్లు



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 24: ముంబై అదానీ కంపెనీ కార్మికుడు, మన గాయకుడు నాగరాజు గత 29 మార్చి రోజున హఠాత్తుగా హృదయ వికారంతో మృతి చెందిన విషయం అందరికి విదితమే. "నాగరాజ్ అభిమానుల బృందం" ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం గాయకులు దివంగత చీమకండ్ల నాగరాజు గారి జ్ఞాపకార్థం సంతాప సభ ముంబై పశ్చిమ గోరేగావ్ లోని ఎ.పి.ఎస్ భవనంలో నిర్వహించారు. ఆరంభంలో నాగరాజు చిత్రపటానికి పూలాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయనకు డప్పుల మోతతో జోహార్లు తెల్పుతూ కళాకారులైన దుబ్బక నరేష్ మహారాజ్, రమేష్ గంగపుత్ర, దర్శనం కృష్ణ లు పాటలు పాడారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ అటూ తెలంగాణ రాష్ట్రంలో ఇటు ముంబై మహానగరంలో నాగరాజ్ అనేక ఉద్యమాల్లో పాటలతో ప్రజల్ని చైతన్య పర్చారని కొనియాడారు. ప్రజావాగ్గేయుడు గద్దర్ వలే ఎర్ర జెండా పాటల నుంచి నీలి జెండా పాటల వైపు పరివర్తన చెందిన క్రియాశీల బహుజన కళాకారుడిగా నాగరాజ్ ప్రయాణం సాగిందని వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో అదానీ కంపెని కార్మిక నేత సిరిపంగి రవీందర్, మాంకల కృష్ణ, నాకా వర్కర్స్ నేత రమేష్ చౌవల్, బి.ఎస్.పి నేత నాగ్ సేన్ మాలజీ, ఎం.టీ.బి.ఎఫ్ ప్రముఖులు మూల్ నివాసి మాలజీ, సృష్టి మీడియా ఎడిటర్ చింతల లక్ష్మణ్ తదితర్లు అభిప్రాయాల్ని వెలిబుచ్చుతూ జోహార్లు తెల్పారు. సభాధ్యక్షులుగా గాయకులు దుబ్బక నరేష్ వ్యవహరించగా రజక ఫౌండేషన్ అధ్యక్షులు ఎల్లిజాల శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# విగ్రహ ప్రతిష్టాపనలో సునీల్ రెడ్డి...!!!



సునీల్ రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న సంఘ సభ్యులు..

ముప్కాల్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి): ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో 'శ్రీ మల్లన్న స్వామి' విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా బుధవారం రోజు ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి.. ఈ సందర్భంగా ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ సరళి అనంతరం సునీల్ కుమార్ రెడ్డి భగవంతునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయడంతో యాదవ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి కోరకు తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా యాదవ సంఘ సభ్యులు కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి, సొసైటీ ఛైర్మన్ జక్క రాజేశ్వర్, మాజీ ఉప సర్పంచులు జక్క గంగారాం, ఏట్టెం మహేష్, యాదవ సంఘ పెద్దలు, కుల సంఘ సభ్యులు, యువజన సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన...!!!

## పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి..



ముప్కాల్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి): ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో 'శ్రీ మల్లన్న స్వామి' విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా బుధవారం రోజు ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.. ఈ సందర్భంగా ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ సరళి అనంతరం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి భగవంతునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయం ఆవరణలో ధ్వజ స్తంభ ప్రతిష్టపన కార్యక్రమంను సైతం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయడంతో యాదవ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోరకు తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలను తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, బద్దం నర్సారెడ్డి, జోగు నర్సయ్య,యాదవ సంఘ పెద్దలు,కుల సంఘ సభ్యులు, యువజన సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం

నిజామాబాద్ ఏప్రిల్24:( ప్రజా జ్యోతి) నిజామాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్ అధ్యక్షతన ఈరోజు కాంగ్రెస్ భవన్ లో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ కాలేద్ అహ్మద్ గారు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్లమెంట్ ఇంచార్జ్ రామార్తి గోపి గారు పాల్గొని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులు కష్టపడి జీవన్ రెడ్డి ని అధిక మెజారిటీ తో గెలిపిస్తే రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సులభం అని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుంది అని, భాజపా తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపరిచేలా పనిచేయాలని వారు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శులు రవీందర్,ముద్దసీర్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబుద్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ గారు, అన్సారీ గారు, జిల్లా కార్యవరగా సభ్యులు. నియోజకవర్గ అధ్యక్షులు నాగేంద్ర బాబు గారు, ప్రీతం గారు, ఫర్హాన్ గారు మరియు మండల, గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.